ChimataMusic.com
Patha Patala Parnasala

# నీ కళ్ళు చూశాను.. కళ్ళలో మన ఇల్లు చూశాను

చిత్రం: స్వర్గానికి నిచ్చెనలు (1977)

పాడినవారు: బాలు

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత:

---

పల్లవి:

నీ కళ్ళు చూశాను.. కళ్ళలో మన ఇల్లు చూశాను

ఇంటిలోనికి రమ్మంటావని ఎదురు చూశాను

నీ కళ్ళు చూశాను.. కళ్ళలో మన ఇల్లు చూశాను

ఇంటిలోనికి రమ్మంటావని ఎదురు చూశాను

ChimataMusic.com
Patha Patala Parnasala

నీ కళ్ళు చూశాను..

చరణం 1:

చిగురుటాకుల పెదవులపై చిరు నవ్వుల మెరుపులు చూశాను

ఆ మెరుపులే నీ పిలుపులనుకుని ముంగిట వచ్చి నిలిచాను

ఆ ముంగిలిలో నీ ముద్దు చూపులు ముగ్గులు వేయుట కన్నాను

ఆ ముగ్గుల వలలో చిక్కుకుని నా మూగప్రేమను తెలిపాను

నీ కళ్ళు చూశాను.. కళ్ళలో మన ఇల్లు చూశాను

ఇంటిలోనికి రమ్మంటావని ఎదురు చూశాను

నీ కళ్ళు చూశాను..

చరణం 2:

బిచ్చమడుగుదామని వచ్చి నే పెదవి మెదపక ఊర్కున్నా

నీ పిడికెడు హృదయం బిచ్చం వేసి నువ్వే మహరాజన్నావు

మహరాణివి నువ్వైనపుడు నే మహరాజును కాకుంటానా

నా మనసే నీకు సింహాసనం.. ఇక మనదే మన్మధ స్వామ్రాజ్యం

నీ కళ్ళు చూశాను.. కళ్ళలో మన ఇల్లు చూశాను

ఇంటిలోనికి రమ్మంటావని ఎదురు చూశాను

నీ కళ్ళు చూశాను.. కళ్ళలో మన ఇల్లు చూశాను..ఊఊ..ఊ..ఊఊ

ChimataMusic.com
Patha Patala Parnasala